ChimataMusic.com

# అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం..

**చిత్రం: ఆహుతి (1988)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం..

అందీ అందని నా ఆశలకు ఆమే ప్రతిరూపం..

ఆ తలపే.. నా ధ్యానం.. ఆ అభినవ దేవత నా ప్రాణం!!

అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం

అందీ అందని నా ఆశలకు ఆమే ప్రతిరూపం

**చరణం 1:**

మల్లెపూలకన్నా.. మంచుపొరలకన్నా.. నా చెలి ముసిముసినవ్వులు అందం..

ఆ.. నెమలి హొయలకన్నా.. సెలయేటి లయలకన్నా.. నా చెలి జిలిబిలి నడకలు అందం!!

అపురూపం ఆ నవలావణ్యం..

అది నా మదిలో చెదరని స్వప్నం!!

అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం..

అందీ అందని నా ఆశలకు ఆమే ప్రతిరూపం..

**చరణం 2:**

పైడి బొమ్మలాంటి.. ఆమె పక్కనుంటే.. పగలే వెన్నెల నే కురిపిస్తా..

ఆ.. నీడలాగ నాతో ఏడడుగులు సాగితే.. ఇలలో స్వర్గం నే సృష్టిస్తా!!

రసరమ్యం ఆ రాగవిలాసం.. వసివాడదు అది ఆజన్మాంతం!!

అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం..

అందీ అందని నా ఆశలకు ఆమే ప్రతిరూపం..

ఆ తలపే.. నా ధ్యానం.. ఆ అభినవ దేవత నా ప్రాణం!!

అందమైన నా ఊహల మేడకు ఆవిడ మణిదీపం

అందీ అందని నా ఆశలకు ఆమే ప్రతిరూపం!!